# దళితుల్లో చైతన్యం తీసుకొస్తాం..!

**- దళిత బిడ్డ మేలుకో పేరుతో టిడిపి కొత్త కార్యక్రమం : టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటీ, జనవరి 5, ప్రభాతవార్త:** కర్నూల్లో దళితుల్లో చైతన్యం తీసుకోచ్చేందుకు దళిత బిడ్డ మేలుకో పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మౌర్యాఇన్‌లో టిడిపి సీనియర్ దళిత నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో ఆయన సమావేశం నిర వ్రహించారు. వాడ వాడాల తిరిగి దళితులను కలిసేందుకు నేతలందరు ఈకార్యక్రమం చేసేందుకు ముందుకు రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. టిడిపి హాయంలో దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏమిచేశామన్నది వివరిస్తామన్నారు. ఈప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో తెలియజేస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే దళితులందరికి మేలు జరుగుతుందన్నారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అధ్వర్యంలో చేపట్టిన నగరమా మేలుకో కార్యక్రమం మాదిరిగా మైనార్టీ కమిటీ మహిళా కమిటీ కూడ స్వతహాగా ముందుకు వచ్చి కార్యక్రమాలు చేయడం సంతోషించే విషయమన్నారు. దళితుల నాయకుల అధ్వర్యంలో చేయనున్న ఈకార్యక్రమాన్ని 33 వార్డుల్లో విజవంతంగా పూర్తిచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయకులు బొల్లెద్దుల రామకృష్ణ,దేవా, సుంకన్న, పోతురాజు రవి, గున్నా మార్క్, సురేంద్ర, మోహన్, నాగన్న, సుందర్‌రాజు, జూటూరు రవి, రాజ్‌కుమార్, నరసింహులు, పాల్‌రాజ్, ప్రసాద్, ఈశ్వరయ్య, పెంచలయ్య, శ్యాం, ప్రభాకర్, శ్రీనివాసులు, పవన్, పండు, కిరణ్, ఆజయ్, భాస్కర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు | నంద్యాల వార్త

6 జనవరి , 2024 | శనివారం | పేజీలు 4


## రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి..

**: సురక్షితంగా గమ్యస్థానం చేరండి**

**నంద్యాల క్రైం, జనవరి 5, ప్రభాతవార్త:** రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని జిల్లా ఎస్పీ రఘువీం రెడ్డి సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధికంగా వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అధికవేగంతో వెళ్లి నిండైన మీ జీవితాలను కోల్పోతున్నారని తెలిపారు. రహదారుల్లో ప్రయాణం చేసేటప్పుడు ఒక్కసారి తన కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని ప్రయాణించాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరు హెల్మెంట్, సీట్‌బెల్టు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించరాదని సూచించారు. రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవతప్పిదం వల్లే మరణాలు, అంగవైకల్యం సంభవిస్తున్నాయని తెలిపారు. వేగం వద్దు ప్రాణం ముద్దు అనే విషయాన్ని గ్రహించి ప్రయాణించాలని సూచించారు.



# 2024లో.. పంతం నెగ్గేనా..!?

- ఇంకా ఆశలు పెట్టుకున్న బుట్టా రేణుకా
- అభ్యర్థిని మార్చడంతో టిడిపిలో జోష్
- రుద్రగౌడ్ పార్టీ మారేనా.?
- యువనాయకుడి కుట్రలు ఫలించేనా..?

**2024 సార్వత్రిక శాసన సభ ఎన్నికల పర్వంలో పోటీ పడటానికి ఎమ్మిగనూరులో ప్రదాన పార్టీలకు చెందిన నాయకులు ఏవరికి వారే రాజకీయ ఎత్తుగడులు వేశారు. అటు ప్రతిపక్షం..ఇటు అధికార పక్షం పోటీకి సై అంటే సై అంటున్నారు. ఈక్రమంలో అధికార వైసిపి చేనేత పురి అయిన ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పంతంతో ఓ నేతన్నకు ప్రధాన్యమిచ్చింది. తనకు సీటు లేదని తెలిసిన ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి తన అనుచరుడికి టికెట్ ఇప్పించుకుని తన పంతం నెగ్గించుకున్నారు. మరోవైపు తనకే సీటు వస్తుందని మాజీ ఎంపి బుట్టా ఆశలపై అధిష్టానం నీళ్లు చల్లింది. ముఖ్యంగా అభ్యర్థుల మార్పుతో వైసిపి శ్రేణుల్లో అలజడి సృష్టిస్తున్నారు. వయోభారం నెపంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు కాకుండా ఇతరులకు సీటు కేటాయించే పనిలో ఉండగా, సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి మాత్రం తన అనుచరుడికే సీటు ఇవ్వాలని పట్టుబడి మరీ పంతం నెగ్గించుకున్నారు. అయితే ఈ మార్పు టిడిపి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉందనే చర్చ జోరుగా సాగుతోంది. అయితే ఇంచార్జి అభ్యర్థి మాచాని వెంకటేష్ కేవలం పేరుకు మాత్రమేనని..పెత్తనం మొత్తం ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డిదే అంటూ పట్టణం మొత్తం కోడై కూస్తుంది.**

*ఎమ్మిగనూరు క్రైం ప్రభాతవార్త:*



**- రుద్రగౌడ్ పార్టీ మారేనా..?**

నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రగౌడ్‌కు మధ్య రాజకీయ వైరంతో పాటు వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాల పట్ల రుద్రగౌడ్ అసహనంగా ఉన్నారు. మొన్నటి వరకు ఎమ్మెల్యే సీటు కోసం రుద్రగౌడ్ తీవ్రంగానే ప్రయత్నాలు చేశారు. గతంలో నియోజకవర్గ ఉప ఎన్నికల్లో రుద్రగౌడ్‌కు ముప్పై వేల పై చిలుకు ఓట్లు వచ్చాయి.

**- మాచాని వెంకటేష్.. మాకొద్దు..!**

మంగళవారం రాత్రి నియోజక వర్గాల ఇంచార్జి భాద్యతలు అప్పగిస్తూ పార్టీ అధిష్టానం విడుదల చేసిన జాబితా ఆధారంగా ఎమ్మిగనూరు నియో జకవర్గానికి మాచాని వెంకటేష్ చేనేత కులానికి అందించారు. ఈవిషయం తెలుసుకున్న పార్టీ క్యాడర్ ఒక్కసారి విస్మయానికి లోనైంది. మాచాని వెంకటేష్ అసలు ఎవరూ..?ఏనాడు ఆయన పార్టీ జెండా మోశారు,జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవడానికి ఎక్కడైనా తన ఉనికిని చాటారా..? ముక్క

**- చివరిలో బుట్టా రేణుకే ఫిక్సా..?**

వైకాపాలో రాజకీయ ప్రస్థానవన మొదలు పెట్టిన బుట్టా రేణుకా తరువాత టిడిపిలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రశ్నర్థకం చేసుకుంది. గత ఎన్నికల ముందు తిరిగి వైకాపాలో చేరినప్పటికి కూడ అప్పటికే ఆలస్యం అయిపోయింది. ఆమె ప్రస్తుతం వైకాపాలోనే కొనసాగుతుంది. 2014లో ఎంపిగా గెలిచిన ఆమె 2019లో టిక్కెట్ లేకుండా చేశారు. దీంతో 2019 ఎన్నికల సమయంలో తిరిగి సోంత గూటికి చేరింది. అప్పటికే అభ్యర్థులను










• వివరాలు 2లో


## పిబ్రవరి 2నే.. ఎలక్షన్ కోడ్..!?

**: ఉన్నది 27 రోజులే మరి**
**: రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,69,33,91మంది**
**: పురుష ఓటర్లు 18324588**
**: మహిళ ఓటర్లు 1,86,04.742మంది**

**నంద్యాల,జనవరి 5,ప్రభాతవార్త ప్రతినిధి :** అంధ్రప్రదేశ్ 2024 ఎన్నికల కోడ్ పిబ్రవరి 2నే ప్రకటించడానికి కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిసి ంది. 2024 పిబ్రవరి 2న ఎన్నికల కోడ ప్రకటించే అవకావము లేక పోలేదు. ఈ నేపద్యములో రాజకీయ పార్టిలు ఎన్నికల ప్రచారాన్ని వేగాన్ని పెంచారు. ఎపిలో విమర్శలు ప్రతి విమర్శలు మద్య ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టుతయారు చేసింది. తన కార్యక్రమాలు ముమ్మురము చేసింది. ఒ వైపు ఈవియంయ మీద అవగాహణ కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది. ఇక తాజాగా ఎపిలో వున్న ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. ఇక ఎన్నికల సంఘం లెక్కల ప్రకారముఎపిలో సుమారు 3కోట్ల69లక్షల, 33వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది. ఇక ఇందులో పురుషుల ఓటర్లు 18324588 మంది ఉండగా మహిళలు 18604742 మంది ఉన్నారని తెలుస్తుందిఇర థర్డ్‌జెండర్ ఓటరుస 3761మంది వున్నారని ఎని న్లల సంఘం లెక్కల్లో పేర్కొంది ఇక రాష్ట్రంలో అత్యదికముగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా అత్యల్పము నర్సాపురం నియోజవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్దారించింది

## విద్యుత్తు షాక్‌కు గురై.. రైతు మృతి

**ప్యాపిలి జనవరి5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో విదు య్తు షాక్‌కు గురై గంగరాజు(55) అనే రైతు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పోలంలోని మోటర్‌కు ప్యూజ్‌ను వేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందారని పేర్కొన్నారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



# సంక్షేమ పథకాల లబ్ది అందని అర్హులకు నగదు

**: సంక్షేమ పథకాల లబ్ది అందని అర్హులకు నగదు**
**: 3089 మంది లబ్దిదారుల ఖాతాల్లో రూ.4.78 కోట్లు జమ**
**- కలెక్టర్ డా.సృజన**

**కర్నూలు, జనవరి 05, ప్రభాతవార్త :** అర్హులై ఉండి వివిధ సంక్షేమ పథకాల క్రింద సంక్షేమ పథకాల లబ్ధి పొందని 3089 మంది లబ్ధిదారులకు ద్వైవార్షిక 5వ విడత నగదు మంజూరు ద్వారా రూ.4.78 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో రాష్ట్ర ప్రబుత్వం జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి నవరత్నాలు ద్వైవార్షిక 5వ విడత నగదు పంపిణీలో భాగంగా అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి పొందని రాష్ట్రంలోని 68,990 మంది లబ్ధిదారలకు రూ.97.76 కోట్ల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయు ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, కర్నూలు పార్లమెంటు సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, నగర మేయర్ బివై.రామయ్య, జిల్లా స్థాయి అధికారులు, లబ్ధిదారుల తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రితో మాట్లాడారు... సంక్షేమ పథకాల లబ్ధి అందని వారిని జల్లెడ పట్టి గుర్తించాలన్న ముఖ్యమంత్రి మాటలను ఆదర్శంగా తీసుకొని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు..ఇందులో భాగంగా జిల్లాలో వివిధ పథకాల ద్వారా 3,089 మంది లబ్ధిదారులకు ఆర్థిక సాయంగా రూ.4.78కోట్ల రూపాయల నగదు లబ్ధి చేకూరిందని కలెక్టర్ వివరించారు. నవరత్నాలు-ద్వైవార్షిక సంక్షేమ పథకాల ద్వారా ఈబిసి నేస్తం ద్వారా 97 మంది లబ్ధిదారులకు రూ.1.45 లక్షలు, జగనన్న అమ్మ ఒడి ద్వారా 2117 మంది లబ్దిదారులకు రూ.3.01 కోట్లు, జగనన్న చేదోడు ద్వారా 635 మంది లబ్దిదారులకు రూ.63.5లక్షలు, వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా ద్వారా 91 మంది లబ్దిదారులకు రూ.75.9లక్షలు, వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 8 మంది లబ్దిదారులకు రూ.1.20 లక్షలు, వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా 17 మంది లబ్దిదారులకు రూ.4.08లక్షలు, వైఎస్సార్ వాహన మిత్ర ద్వారా 124 మంది లబ్దిదారులకు రూ.17.9లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. ఈ విధంగా జిల్లాలోని 3,089 మంది లబ్దిదారులకు రూ.4,78,86,372 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం నవరత్నాలు-ద్వైవార్షిక నగదు పంపిణీకి సంబంధించి 3089 లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, కర్నూలు పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్, పాణ్యం శాసనసభ్యులు, పత్తికొండ శాసన సభ్యులు, నగర మేయర్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, డిసిఎంఎస్ ఛైర్మన్ చేతుల మీదుగా రూ.4.78కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. వైయస్సార్ పెన్షన్ కానుక సంబంధించి 5 మందికి నూతన పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు 2,48,072 మందికి రూ.3వేలు పెంచిన పెన్షన్ కలుపుకొని రూ.74.46 కోట్ల రూపాయల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, కర్నూలు పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్, పాణ్యం శాసనసభ్యులు, పత్తికొండ శాసన సభ్యులు, నగర మేయర్ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, డిసిఎంఎస్ ఛైర్మన్, పెన్షన్ దారులకు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సలీం బాషా, బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, డిఎల్డిఓ బాలకృష్ణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## యాగంటి ఆలయానికి రూ.38లక్షల ఆదాయం



**బనగానపల్లెరూరల్, జనవరి5, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు శు క్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, నంద్యాల తనిఖీ అధికారి ఎస్.శశికుమార్‌ల పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు గత ఆరు నెలల నాలుగు రోజులకు గాను రూ.38,09,924ల ఆదాయం చేకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా హుండీ లెక్కింపులో ఎలాంటి బంగారు, వెండి లభించలేదని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ సేవా సమితి సేవకులు, పోలీస్ అధికారులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# రెవెన్యూ అధికారి.. దర్బార్..!

**రోజు వందలకొద్ది ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ది కొరకు కుల, ఆదాయ పత్రాలపై అధికారుల సంతకాల కోసమో లేక వారి భూముల పాసు పుస్తకాల కొరకు ఇలా అనేక పనులు నిమిత్తం నియోజకవర్గంలోని ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తూ ఉంటారు. ఆ కార్యాలయంలో ప్రజలు చెప్పులు అరిగేలాగా తిరిగినా,పిల్లాపాపలతో కలిసివచ్చి పడిగాపులు కాసిన పనులు జరగడం,జరుగకపోవడం దేవుడికి ఎరుక కానీ ఆ కార్యాలయంలో అడుగుపెడితే మాత్రం వారికి రోజు చీదరింపులు,తిట్ల పురాణాలు, అవాకులు, చవాకులు,అవమానాలు మాత్రం తప్పడం లేదనేది తెలుస్తుంది. నియోజకవర్గంలో పనుల నిమిత్తం వచ్చే వారందరు ఆ శాపనార్ధాలతో తీవ్రమనోవేదనకు గురై వెనుదిరిగే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ కిందిస్థాయి ఉద్యోగుల వలన జరుగుతున్నాయంటే కానే కాదు..?సాక్ష్యాత్తు రెవెన్యూ ఉన్నతాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఓ ఉన్నతాధికారి తన కార్యాలయంలో ఏ బిడ్డా..ఇది నా అడ్డా..అంటూ దర్బార్ చేస్తూ దురుసుగా ప్రవర్తిస్తుండడంతో ప్రజలు ఆ అధికారి తీరు పట్ల తీవ్ర అసహనంతో ఉన్నారు.**


2లో


**ఆదోని,జనవరి 5,ప్రభాతవార్త** ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నరగా (గడప గడపకు మన ప్రభుత్వం) అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకే పంపిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకోండి వారి సమస్యలు తీర్చండి అని చెబుతున్నా, ఇదేకాకుండ స్పందన కార్యక్రమం ద్వారా ప్రజా సమస్య లను తీర్చడం కొరకు సబ్ కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు, కలెక్టర్లు సైతం సమస్యలు తెలుసు కుంటూ అధికారులు ప్రజలతో స్నేహభావంగా ఉండాలని తెలుపు తున్నా ఆదోని రెవెన్యూ కార్యాల యంలో మాత్రం అందుకు విరుద్ధం. ఈ అధికారి చేష్టలు ఈ మద్య తారాస్థాయికి చేరి,సబ్ కలెక్టర్ కార్యాలయం వైపు ఓ దారి మరోవైపు సబ్ కలెక్టర్ కార్యాలయం వైపు ఓ దారి ఉంటుంది. ఆ దారిలో అటువైపుగా ఎవరైనా వెళ్లినా వెంటనే వచ్చి కిందిస్థాయి ఉద్యోగులను నానా బూతులు తిట్టి ఇది ఏమైనా బస్టాండా..?లేక రైల్వేస్టేషనా..?..

## వైభవంగా ధర్మపురి క్షేత్రంలో రాజాశ్యామలాంబ మహాయాగం..

**- హజరైన రాజకీయ ప్రముఖులు**

**కోడుమూరు,జనవరి 5, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో ధర్మపురి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన రాజాశ్యామలాంబ మహాయాగం ఎంతో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి రాజకీయ పుర ప్రముఖులు హజరయ్యారు. వీరంతా యాగంలో పాల్గొని యాగ కార్యక్రమాలను తిలకించారు. ఈ మహాయాగ కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి,టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సినియర్ రాజకీయ నాయకులు కోట్ల హరిచక్రపాణిరెడ్డి,కుడా ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోట్ల కవితమ్మ,కోట్ల రాఘవేంద్రారెడ్డిలు పాల్గొని రాజాశ్యామలాంబ మహాయాగం కార్య క్రమాలను తిలకించారు.యాగ మహాయజ్ఞంలో కోడుమూరు అయ్యప్ప స్వామి ఆలయ కమిటి సభ్యులతో పాటు 200 మంది కుటుంబాల దంపతులు యాగంలో పాల్గొని పూర్వక అష్టాదశ శక్తి పీఠాంబికా సహిత శ్రీవిజయ రాజాశ్యామలాంబ అమ్మవారికి విశేష పూజలు గావించారు. ఈ యాగ కార్యక్రమాలను వేద పండితులు,పురోహితులు రవిసింహ శాస్త్రీ సుధీర్ స్వామి,ధూలపాళ సురేష్ శాస్త్రీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ఆయా గ్రామాల నుంచి అయ్యప్ప స్వామి భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు భాస్కరరెడ్డి, జీతూరి రవి,ఎసి రఘు,మాదుగుండు రాఘవేంద్ర, పూలమామిడి వెంకటేశ్వర్లు,లద్దగిరి లక్ష్మన్న, బండ నాగరాజు,కిరణ్,నాగేశ్వరరెడ్డి,ఆకుల ధనుంజయ, సోమామోహన్ స్వామి,బాలాజీ,గురుస్వామి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## తిక్కారెడ్డికే.. సీటు గ్యారెంటీ లేదు..!

- ప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తారు
- చంద్రబాబు అబద్దాల కోరు
- చేతగాని హామీలతో పసలేని ఆరోపణలు
- ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి



**పెద్దకడబూరు,జనవరి 5,ప్రభాతవార్త:** టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డికే ఎంఎల్ఏ సీటు గ్యారెంటీ లేదని అలాంటప్పుడు రోజుసాయంత్రం ఊరూరు తిరుగుతూప్రజలకు ఏమి గ్యారెంటీ ఇస్తున్నారని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి సెటైర్లు వేశారు. టిడిపి టికెట్‌కోసం ముగ్గురు పోటీ పడుతున్నారని ప్రజలు ఎవరిని నమ్మాలో తెలియదని చంద్రబాబు అబద్దాలకోరని చేతగాని హామీలిస్తూ వైసిపిపై పసలేని ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. శుక్రవారం మండల కేం ద్రమైన పెద్దకడబూరలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని అనతంరం ఎంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాడన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన రెండేళ్ళు కరోనా ఉండడం వలన అభివృద్ధి ఆగిపోయిందని మిగిలిన రెండున్నరేళ్ళ కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామనిస్కూళ్ళు,వైద్యశాలలు,సచివాలయాలు నిర్మించామన్నారు. వీటిని చేస్తూనే సంక్షేమ పథకాలు ఆగకుండా అందించామన్నారు. మరోసారి వైసిపికి అధికారం ఇస్తే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రజలంతా జగన్ వెంటే ఉన్నారని చంద్రబాబు మాయమాటలను ప్రజలు వినరన్నారు. పురుషోత్తంరెడ్డిమాట్లాడుతూ బాలనాగిరెడ్డిని ఓడించే మగోడు పుట్టలేదని తిక్కారెడ్డి కాకుండా లోకేష్.చంద్రబాబులు పోటీచేసినా తారాపురం గిడ్డాంజనేయస్వామి సాక్షిగాఓడిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి,ఎంపిపి శ్రీవిద్య, జడ్‌పిటిసి రాజేశ్వరి డిఎల్‌డిఓ నాగేశ్వర్‌రావు,ఎంపిడిఓ ప్రభాకర్, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, ముక్కరన్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పోర్ట్స్ మీట్

**: పరేడ్ గ్రౌండ్లో 6,7 తేదీలలో ఈవెంట్స్**

**కర్నూలు, జనవరి 5, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో పోలీస్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించనున్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు జరగనున్నాయి. జిల్లాలోని అన్ని పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో పనిచేసే పోలీ సులు, అధికారులు ఈ క్రీడల్లో పాల్గొననున్నారు. ఇందులో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్లు, లాంగ్ జంప్, జావలిన్ త్రో, షాట్ పుట్ ఈవెంట్స్ విభాగంలో ఉంటాయి. వాలీ బాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ గేమ్స్ ఉంటాయి. శుక్రవారం రాత్రి 8 గంటల లోపు ఏఆర్ డిఎస్‌పికి ఆసక్తి గల క్రీడాకారులు రిపోర్టు చేసుకోవాలి. ఇతర వివరాల కొరకు ఏఆర్ డీఎస్పి ఇలియాస్ ను సంప్రదించాలని పోలీస్ శాఖ ఒక ప్రకటనలో వివరించింది

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గ అభివృద్ధి

**: మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు జనవరి5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీశైలం నియోజకవర్గంను అన్ని విదాలుగా అభివృద్ధి చేసే విదంగా ముందుటానని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం పట్టణంలోని 16వ వార్డు పరిధిలో బాబు ష్యూరుటి భవిష్యత్ గ్యారెంటి అనే కార్యక్రమంను గడప గడపకు తిరుగుతూ 3వ రోజు ప్రారంభించారు. ముందుగా వార్డు ఇంచార్జీ రాష్ట్ర మైనార్టీ నాయకులు నాగూర్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్‌లు మార్యద పూర్వకంగా మాజీ ఎంఎల్ఏ బుడ్డాను ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పలు సంక్షేమ పథకాలను అమలు చేసే విదంగా తెలుగుదేశం పార్టీ ప్రణాళిక సిద్దం చేసిందని వివరించారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తే ఎంఎల్ఏగా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విదాలుగా అభివృద్ధి చేసే విదంగా ముందుటానన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పరపు రవిప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మైనార్టీ సెల్ నాయకులు కలిముల్లా, తెలుగు యువత విబాగం నాయకులు సతీష్‌బాబు, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 2024లో.. పంతం నెగ్గెనా..!?

(మొదటి పేజీ తరువాయి ) :

**- రుద్రగౌడ్ పార్టీ మారేనా..?**

ఆయనకు నియోజకవర్గంలో బలమైన క్యాడర్ కూడా ఉంది. కానీ ఉన్నట్టుండి ఎమ్మెల్యే అనుచరుడైన మాచాని వెంకటేష్‌కు టికెట్ కేటాయించడంతో పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

**- మాచాని వెంకటేష్.. మాకొద్దు..!**

ప్రకటించడంతో బుట్టా రేణుకకు జగన్ టిక్కెట్ ఇవ్వలేక పోయారు. అయినప్పటికి కూడ ఆ ఎన్నికల్లో బుట్టా రేణుక వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ వైసిపికి అండగా నిలిచింది. అయితే వచ్చే 2024 ఎన్నికల్లో టిక్కెట్ వచ్చే అవకాశాలు లేవని చర్చించుకుంటున్న సమయంలో జగన్ బంపర్ ఆఫర్ ప్రకటించడంతో ఎన్నో ఆశలతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పోటీకి సిద్దమైయింది. అయితే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డికి బుట్టా రేణుక ఎమ్మిగనూరులో పోటీ చేసేందుకు నిరాకరించడంతో తన అనుచరుడికి సీటు తెప్పించుకున్నాడు. అయితే ఎన్నిలక చివరి దశలో మాత్రం వైసిపి అధిష్టానం ఎమ్మిగనూరు నియోజకవర్గ అభ్యర్థిగా బుట్టా రేణుక బరిలో నిలిపేందుకు ఫిక్స్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే అందరి నోటా..బుట్టా మాటే వినిపిస్తుంది. మరి చివరి దశలో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పంతం నెగ్గుతుందా..? లేక బుట్టా రేణుకకు అదృష్టం వరిస్తుందో..లేదో..? వేచి చూడాల్సిందే మరి.

**- చివరిలో బుట్టా రేణుకే ఫిక్సా..?**

మోహంలేని మనిషిని ఎలా పార్టీ భాద్యతలు అప్పగిస్తారు అంటూ నియోజకవర్గంలో వైసిపి నాయకులు మండిపడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే తన అనుచరుడైన మాచాని వెంకటేష్‌ను వెంటపెట్టుకుని వెళ్లడంతో వైసిపి నాయకులు సదరు అభ్యర్థి ఇష్టం లేదన్న వాదన వ్యక్తం చేసేందుకు కార్యక్రమానికి ఎగనామం పెట్టినట్లు సమాచారం. అయితే ఇంటి దొంగను ఈశ్వరుడైన పసిగట్టలేటు అన్నట్లు అధికార పార్టీలో ఓ యువనేత వైసిపి నాయకులను రెచ్చగొట్టి ఇంచార్జీ అభ్యర్థి సీటు రద్దు చేయించేందుకు కుట్ర పన్నుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే ఇంచార్జీ అభ్యర్థికి అధికార పార్టీ యువనాయకుడికి కొన్ని సంధర్భాల్లో వీరిద్దరి మధ్య విభేదాలు రావడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. దీంతో ఆ యువనాయకుడు ఇంచార్జ్ అభ్యర్థి కింద పార్టీలో పనిచేయలేక ఏలాగైనా సీటు రద్దు చేయించే పనిలో నిమగ్నమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంచార్జి అభ్యర్థి మాచాని వెంకటేష్ ఎన్నికల వరకు కొనసాగితే అధికార పార్టీ యువనాయకుడు పార్టీ మారే ఆలోచనలో కూడ ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలించిన ప్రత్యేక అధికారి

**ప్యాపిలి జనవరి5(ప్రభాతవార్త ):** ప్యాపిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్యాపిలిలోని ఒకటవ సచివాలయంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి మురళీధర్‌రెడ్డి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టరు వెంకటరమణలు పరిశీలించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్రను నిర్వహించి ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన, క్షయవ్యాధి ముక్తి భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 నాటికి దేశంలో క్షయను నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి వెళ్ళి చికిత్స తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశు భ్రతను పాటిస్తే అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ప్రత్యేక వైద్యులు జి.కళ్యాణ్‌బాబు, చిన్నపిల్లల డాక్టరు రాజేశ్వరి, డాక్టరు నితీష్‌లు ప్రజలకు వైద్యపరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడివో ఫజల్ రహిమాన్, జడ్పిటిసి శ్రీరామ్‌రెడ్డి, వైకాపా నాయకులు మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, డాక్టరు చెన్నకేశవులు, వాణిశ్రీ, ఈవోఆర్డీ బాలక్రిష్ణ, విజయకుమారి, రాఘవేంద్రగౌడు,మనోహర్‌రెడ్డి, గంగాదేవి, ప్రసన్న, ఎంఎల్‌హెచ్‌సిలు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు క్యాలెండర్ డైరీ విడుదల

**పత్తికొండ,జనవరి5,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని చదువుల రామయ్య భవనంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రయ్య,ఎస్టీయు రాష్ట్ర నాయకులు కొత్తపల్లె సత్యనారాయణల చేతుల మీదుగా ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను,డైరీలను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పై ఎస్టీయు నిరంతరం పోరాడుతుందని వారన్నారు.ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని,జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని,ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు ప్రతినెల 1వ తేదిన జీతాలు చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న డీఏలు,పీఆర్సీ బకాయిలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు నారాయణ,చెన్నకేశవులు,బలరాముడు,చంద్రశేఖర్ యాదవ్,మారుతి,ఆవుల నాగరాజు,మౌలేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలి

**మహానంది, జనవరి 5, ప్రభాతవార్త:** మహానంది మండలంలో సమగ్ర భూ సర్వే సవరణలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ జనార్ధన్‌శెట్టి అన్నారు. మండలంలోని గాజులపల్లె గ్రామంలో సచివాలయం నందు రీసర్వే సవరణలపై గ్రామ సభ నిర్వహించారు. ఈసందర ్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 16వ తేది వరకు రీసర్వే సవరణపై గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రైతుల భూముల రీసర్వేకు సంబంధించిన సమస్యలుంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కామేశ్వర్‌రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండిగడ్డి తిని నిరసనకు దిగిన అంగన్‌వాడీలు

**- రోడ్డుప్రమాదంలో అంగన్‌వాడీ హెల్పర్‌కు గాయాలు..**

**వెల్దుర్తి,జనవరి5,ప్రభాతవార్త :** అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చేసు ్తన్న సమ్మె శుక్రవారానికి 25రోజులకు చేరింది.ఈ సమ్మెలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీలు ఎండిగడ్డి తిని నిరసన తెలిపారు.ఈ సమ్మెకై వస్తున్న తరుణంలో బైక్ నుంచి కిందపడి మండలంలోని లింగాలపల్లి అంగన్‌వాడీ హెల్పర్ దస్తగిరమ్మ గాయాలకు గురై చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆమెను వెల్దుర్తి,క్రిష్ణగిరి ప్రాజెక్టుల అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం నాయకులు చాందినీ, ఈదమ్మ,విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారి దర్బార్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** లేక రైల్వేస్టేషనా..?అని పత్రిక భాషలో వాడరాని కొన్ని పదాలతో తిడుతూ కిందిస్థాయి ఉద్యోగులైనా,సామాన్య ప్రజలైనా సరే ఆ క్షణాన ఆ కోపానికి, ఆ జ్వాలానికి బలి కావాల్సిందే. ఇలా రోజు సుమారు పది నుంచి పాతిక మందిని చీవాట్లు పెట్టనిదే ఆ ఉన్నతాధికారి ఇంటికి వెళ్ళరు..కొంతమంది ప్రజలు ఎదురుతిరిగి మాట్లాడితే ఇక అంతే..! కిందిస్థాయి ఉద్యోగులను బెదిరించి నాపైనే వాళ్లను ఉసిగొలుపుతారా..అంటూ చిరు ఉద్యోగులపై టాపు లేచేలా అరిచేస్తారు. చిరు ఉద్యోగులు చేసేదేమీ లేక బయటికి వచ్చి వారికి సర్దిచెప్పి రెండు చేతులు జోడించి మొక్కే పరిస్థితికి వచ్చిందంటే ఆ అధికారి చేష్టలు ఏరకంగా ఉంటున్నాయో తెలుస్తుంది. మరో కోణంలో తీసుకుంటే రెవెన్యూ కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలు చేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తన పక్కనే కూర్చోబెట్టుకుని రెవెన్యూ కార్యాలయంలోనే ఏ సేవలు చేయాలన్నా భూముల విషయంలో ఆన్‌లైన్ నమోదు చేయాలన్న(కీ) మొత్తం ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితోనే ఉంచి కిందిస్థాయి ఉద్యోగులు ఆ వ్యక్తినే సంప్రదించే విధంగా ఆదేశాలు జారీ చేశారని తెలుస్తుంది. ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగినితో ప్రజలు పొరపాటున మాట్లాడడానికి వస్తే ఇక అంతే పొద్దున్నే ఎవరి మొహం చూశామో..అనుకుంటూ ఆ తిట్లతో వెనుతిరుగుతున్న కొందరు ప్రజలు ఈ ఉన్నతాధికారి బదిలీ ఎప్పుడు జరుగుతుందా..?కూసింత దూరంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఉన్నా అక్కడ విధులు నిర్వహిస్తున్న పైస్థాయి అధికారులకు ఈ అధికారి చేష్టలు కానరావా..అంటూ మరికొంతమంది ప్రజలు తలబాదుకుంటున్నారు. ఏదిఏమైనా ప్రజాక్షేత్రంలో ఉద్యోగులందరూ పనిచేసేది ప్రజల కోసమే అనేది ప్రభుత్వ శాఖలో ఉన్న వారందరు ఆత్మ పరిశీలన చేసుకుని ఉద్యోగాలు చేస్తేనే అటు ప్రజలకు,వారు తీసుకుంటున్న జీతాలకు న్యాయం జరుగుతుందనేది గ్రహించాలి..! ఈ దురుసు అధికారి విషయంలో ఏ పై అధికారి రంగంలోకి దిగి కనువిప్పు కలిగిస్తారో వేచిచూద్దాం..!

## స్మార్ట్ మీటర్లు వద్దు..ఉచిత కరెంటే ముద్దు..!

**ఆస్పరి,జనవరి 5,ప్రభాతవార్త :** మాకు స్మార్ట్ మీటర్లు వద్దు..ఉచిత కరెంటే ముద్దు..అని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నగదు బదిలీ పథకాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి రైతులకు శాపంగా మారుతున్న స్మార్ట్ మీటర్లు మాకొద్దన్నారు. రైతులు,నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలన్నారు. రైతులకు శాపంగా మారుతున్న జీఓ 21ని తక్షణమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండ దొంగతనంగా పొలాలకు వెళ్లి వ్యవసాయ బోర్ల దగ్గర స్మార్ట్ మీటర్లు బిగిచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు అంజినయ్య,రంగన్న,ఉరుకుందప్ప,బ్రహ్మయ్య,క్రిష్ణమూర్తి,రాజశేఖర్,రైతులు గోపాల్,దస్తగిరి,రామచంద్ర,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడిగరేవుల గ్రామంలో అయోధ్య అక్షింతల వితరణ

**గడివేముల, జనవరి05, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామంలో శ్రీరామ జన్మభూమి అయినటువంటి అయోధ్య నుంచి శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ వారు పంపించిన అక్షింతలను శుక్రవారం గ్రామంలో వితరణ నిర్వహించారు. గ్రామంలో జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు రామ్‌ప్రసాద్, మధుసూదన్‌రావు, గ్రామపెద్దలు చింతల గోవిందరాజులు, చిన్న మహేశ్వరరెడ్డి, నీరుకట్టు శ్రీనివాసులు, పెద్దకృష్ణుడు, రామసుబ్బయ , రాజేశ్వరయ్య, శివశంకర్, బుడ్డన్న, వెంకటేశ్వర్లు, రంగస్వామి, సీతారామయ్య, రవికృష్ణ, వంశీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన

**చాగలమర్రి,జనవరి5,ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వివిధ వర్గాలకు ఇచ్చిన పలు హామీలను తుంగలో తొక్కారని టీఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహులు తెలిపారు.స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఏఐటీయుసీ,సీఐటీయు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధికంగా నిర్వహిస్తున్న నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 25రోజులకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పొర్లుదండాలతో నిరసన తెలిపారు.ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకురాళ్లు చంద్రకళ,వహీదా,ఇందుమతి,సీఐటీయు నాయకురాళ్ల పద్మావతి,వసంత,నాగమణి,సంజమ్మల,అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**కౌతాళంరూరల్, జనవరి05, ప్రభాతవార్త;** జాతీయస్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు మండలంలోని బదినేహాల్ జిల్లా పరిషత్ ఉన్నత కన్నడ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మారెప్ప, షేక్షావలి అనే విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహరాజు తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలోని గోహానాలో జరుగుతున్న జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం హరినాథరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

## రైతుల పక్షపాతి సిఎం జగన్

**హొళగుంద,జనవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని వైసిపి యువనేత ఎస్‌కె గిరి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామ సచివాలయం నందు వైఎస్సార్ జలకళ కింద మంజూరైన మోటారు పైపులు,పంపుసెట్టును రైతు లింగయితీ చంద్రశేఖర్‌గౌడ్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ రైతులకు పెద్దపీట వేశారన్నారు. రైతు సంక్షేమం కోసం రైతుభరోసా,వ్యవసాయ పనిముట్లు తదితర సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శరబన్న,బని,శంకరి,ఈరన్న,చైతన్య పాల్గొన్నారు.

## రైతులను రాజులుగా చూడడమే జగనన్న ధ్యేయం

**కౌతాళంరూరల్, జనవరి05, ప్రభాతవార్త;** రైతులను రాజులుగా చూడడమే జగనన్న ధ్యేయమని వైసీపీ యువ నాయకుడు గురునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బాపురం గ్రామంలో జగనన్న భూహక్కు పత్రం, రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతులమీదుగా అందజేశారు. గతంలో జరిగిన రీ-సర్వేలో భాగంగా 636 పట్టాదారు పాసు పుస్తకాలు మంఊరయ్యాయని వీఆర్వో రామాంజనేయులులు తెలిపారు. ఈ సందర్భంగా గురునాథ్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతులను రారాజులుగా చేయడమే జగనన్న లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. జగనన్న భూహక్కు మరియు భూరక్ష పట్టాదారు పాసు పుస్తకాల వల్ల రైతు భరోసా, పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, బ్యాంకు రుణాలు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, అయ్యప్పరెడ్డి, రాఘవరెడ్డి, జైపాల్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విష్ణు, వెల్ఫేర్ అసిస్టెంట్ హుసేని, వలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన

**ఆస్పరి,జనవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని 25వ రోజు ఆస్పరిలో మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు హనుమంతు,కృష్ణమూర్తి, డివైఎఫ్ఐ నాయకులు మురళీలు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు రాష్ట్రప్రభుత్వం చరి ్చంచి వెంటనే పరిష్కరించాలన్నారు. 25రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు తమ వేతనాలను పెంచి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెలో రోజుకో ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం మాత్రం చర్చల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ నాయకురాలు రాణి, విశ్వకుమారి,ప్రమీళ,నాగమణి,గీతావాణి,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - ఏఐటియుసి

**ఆత్మకూరు జనవరి5,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ముని ్సపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ చేపడుతున్న సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు 11వ రోజు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె కొనసాగించారు. ముందుగా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి ఎస్.అహ్మదహుసేన్, సిపిఐ తాలుక నాయకులు ప్రతాప్, కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకటశివుడు, మున్సిపల్ వర్కర్స్ నాయకులు అన్నలదాసు బీసన్నలు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలు కాపాడుతున్న మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిన్నచూపు చూడడం తగదని పేర్కొన్నారు. ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం, మరో వైపు పాలకుల నిర్లక్ష్యంతో పనికి తగ్గా వేతనాలు చెల్లించడంలో విఫలమైయ్యారని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు రూ.26వేల వేతనం చెల్లించి పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఈఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలియజేశారు. ప్రభుత్వం స్పందించేంత వరకు మున్సిపల్ కార్మికుల సమ్మెను కొనసాగిస్తునే ఉంటామని వివరించారు. ఈ కార ్యక్రమంలో ఏఐటియుసి నాయకులు చాంద్‌బాస, లల్లు, మాబాష, షబీర్, ఖాదర్‌వలి, జాకీర్, మున్సిపల్ కార్మికులు నాగరాజు, కటారి బాబు, రాజు, శంకర్‌రావు, దొరస్వామి, నాగన్న, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా, ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధం

**కర్నూలు విద్య, జనవరి 5, ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికలు శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక బద్ధంగా అన్ని ముందస్తు చర్యలు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకొని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి మంచి ప్రవర్తనకు బైండోవర్ కేసులు నమోదుచేయాలని అదేశించారు. సమస్యాత్మక అతి సామస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్స్‌లు పరిశీలించాలని ముందస్తు సమాచారం గురించి సమిష్టి కృషిచేయాలన్నారు. నాటుసారా, అక్రమ రవాణా నియంత్రించాలని అదేశాలన్నారు. తరచు కాటన్‌సెర్చ్ నిర్వహించాలని చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలని వాహనాలు ముమ్మరంగా తనిఖీలు చేయాలని అదేశించారు. రౌడీషిటర్లపై ప్రత్యేకదృష్టి వుంచి నిఘా పెంచాలన్నారు. పెండింగ్ ఎల్‌బిడ్ల్యుఎస్‌ను ప్రతే ్యకటీమ్ త్వరగతిన ఎగ్జిక్యూట్‌చేయాలని అధికారులను అదేశించారు. శుక్రవారం రానున్న సార్వత్రిక ఎన్నికల ఆంధ్ర ప్రదేశ్ శాసన సభఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో కలిసి జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, పోలీస్ కార్యాలయం నుండి సెల్‌కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికల్లో నమోదు అయి ట్రైల్ నడుస్తున్న కేసుల స్థితులను తెలుసుకున్నారు. ఈకార్య క్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండ పెళ్ళిళ్లు చేయడం నేరం

**ప్యాపిలి జనవరి5(ప్రభాతవార్త):** ప్రభుత్వ ఖాజీ అనుమతి లేకుండ వివాహలు చేస్తే చట్టరీత్యా నేరమని ప్రభుత్వ ఖాజీ మహబూబ్‌ఖాన్ అన్నారు. పట్టణంలోని జామియా మసీదులో శుక్రవారం ప్రభుత్వ ఖాజీ మహబూబ్‌ఖాన్‌ను ముస్లీంలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ముస్లీం, దూదేకుల, వివాహ ధృవీకరణ, ఖులా, తలాక్, విడాకులు, దహన సంస్కారం చేయడానికి ధృవీకరణ పత్రాలు, కుల, ఇస్లాం మార్పిడి ధృవీకరణ పత్రాల జారీ, భార్యభర్తల పంచాయితీలు చేయవచ్చని వివరించారు. ప్రభుత్వ ఖాజీ అనుమతి తీసుకుని వివాహలు చేయాలని సూచించారు. ముస్లీంల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడివో ఫజల్ రహిమాన్, రహంతుల్లా బాష, ఖాజా హుసేన్, చెక్‌పోస్టు మాబు, అజ్మత్, మిర్చీ ఖాజా, హుసేన్ మహమ్మద్, మదార్, కరెంట్ బాష, సాధక్‌వలి, శిలార్, మహబూబ్‌బాష, జిలాన్, షాకీర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వైయస్‌ఆర్ భీమా అందజేత

**అవుకు, జనవరి 5, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామవరం గ్రామానికి చెందిన పసుపల మద్దిలేటి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. వివరాల్లోకి వెళ్లితే అనారోగ్యంతో పసుపల మద్దిలేటి నంద్యాలలోని ఉదయనందా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న రామవరం సర్పంచ్ మూరబోయిన మనోహర్ వైయస్‌ఆర్ భీమా పథకం ద్వారా రూ.10 వేల సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి హరి, వెల్ఫేర్ అసిస్టెంటు సురేంద్రనాయక్, మూరబోయిన మధు, డీలర్ స్వామిదాసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అంగన్వాడిల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం - సిఐటియు

**పగిడ్యాల, జనవరి 5,ప్రభాతవార్త :** అంగన్వాడిల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవదికసమ్మె శుక్రవారం నాటికి 25రోజులకు చేరుకుంది.తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఎపిశాఫ్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కలుసేందుకు వెళ్లగా వాహనం ఆపకుండా వెళ్లిపోయారు. దీంతో మండల వైకాపా మండల అధ ్యక్షులు పుల్యాల నాగిరెడ్డి కి వినతిపత్రం సమర్పించారుఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాజిదాబేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాస్కరెడ్డి, నాయకురాలు కృర్షిద్‌బీ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్స్ అమలు చేయాలనీ కోరుతూ 25రోజులుగా నిరవదికసమ్మె కొనసాగిస్తున్నా ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్రకేంద్రంలో 24గంటల అమరణనిరాహారదీక్షలు జరుగుతున్నాయనీ రేపటి నుంచి జిల్లా కేంద్రాల్లో ఆమరణ నిరాహారదీక్షలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం పట్టిం ్పులకు పోకుండా అంగన్వాడిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామనీ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాములమ్మ, నాగమణి, ప్రభావతమ్మ, వరలక్ష్మి, పద్మావతి, అనురాధ, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిజినవేములలో ఆరోగ్య సురక్ష

**నందికొట్కూరు,జనవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం గ్రామ సర్పంచ్ జి.రవియాదవ్, యం.పి.పి.మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకే ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజల ముంగిటకే వచ్చి అన్ని రకాల జబ్బులకు వైద్యం అంధిస్తున్నారని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్య పరిస్థితులను బట్టి మెరుగైన వైద్య కోసం ఇతర ప్రాంతాలలో చూపించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని వారు తెలిపారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని చికిత్సలు, పరీక్షలు చేయించుకున్నారు, అనంతరం ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ.శోభారాణి, ఎం.పి.టి.సి.పబ్బతిజ్యోతి, ఈఓఆర్డీ సంజన్న, వైద్య బృందం, స్తానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవెంతుర్ల సర్పంచ్‌గా లక్ష్మిదేవి నియామకం

**కొలిమిగుండ్ల,జనవరి5,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం పెద్దవెంతుర్ల గ్రామం నూతన సర్పంచ్‌గా సిరియపురెడ్డి లక్ష్మిదేవిని నియమిస్తూ ఎంపిడివో సాయికృష్ణ ధృవీకరణపత్రాన్ని శు క్రవారం అందజేశారు.పెద్దవెంతుర్ల సర్పంచ్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.పద్మాంజలి అనారోగ్య కారణాలతో ఇటీవల కొద్ది రోజుల క్రితం తన పదవికి రాజీనామా సమరి ్పంచారు.దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దవెంతుర్ల ఉపసర్పంచ్‌గా ఉన్న లక్ష్మిదేవిని సర్పంచ్‌గా నియమిస్తూ ధృవీకరణ పత్రాన్ని ఎంపిడివో అందజేశారు.

## జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**చాగలమర్రి,జనవరి5,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పౌరసరఫరాల శాఖ అనుసంధానంతో రెండు లేదా మూడు రైతు భరోసా కేంద్రాలను క్లస్టర్‌గా తీసుకుని ఆ రైతు భరోసా కేంద్రాల పరిధిలో జొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు.శుక్రవారం మండలంలోని పెద్దవంగలి రైతుభరోసా కేంద్రం నందు గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జొన్న కొనుగోలు కేంద్రంలో విక్రయించదలచిన రైతులు తప్పకుండా ఈ పంట నమోదు చేసుకుని ఉండాలన్నారు.కొనుగోలుకు సంబంధించి నాణ్యత ప్రమాణాల ఆధారంగా క్వింటాల్‌కు రూ.3180లు హైబ్రీడ్ రకం మద్దతు ధర ప్రకటించడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ప్రస్తుత రబీ పంట కాలానికి సంబంధించి ఈ పంట నమోదు చేసుకోనివారు తప్పక చేసుకోవాలన్నారు.పంట రుణాలు తీసుకోని రైతులు ఎవరైనా ఉన్నచో ప్రభుత్వం వారికి కేసీసీ కార్డులు అందించి లోన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

**హొళగుంద,జనవరి 5,ప్రభాతవార్త :** గ్రామ సమస్యల పరిష్కారం కోసమే ప్రతి 3నెలలకోసారి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు హెబ్బటం సర్పంచ్ కృష్ణవేణి,పంచాయతీ కా ర్యదర్శి రాజశేఖర్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామన్నారు. అలాగే గ్రామంలో శానిటేషన్,డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. తాగునీటి సమస్య,పైప్‌లైన్ లీకేజీ తదితర సమస్యలను తమ దృష్టికి వస్తే వెంటనే పరిష్కారమయ్యేవిధంగా చర్యలు చేపడతామన్నారు. అలాగే జగనన్న పెన్షన్ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. మొత్తం 417 పాత పెన్షన్‌లు,నూతనంగా 8పెన్షన్లు మంజూరయ్యాయని మొత్తం 426 పెన్షన్లు ఉన్నాయన్నారు. ఇంకా ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే వెంటనే వాలంటరీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. నరసప్ప,గాదిలింగప్ప,పరమేష్,భీమేష్, తదితరులున్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిపి

**పత్తికొండ,జనవరి5,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని చక్రాల రోడ్డులో ఉన్న డాక్టర్ బీఆర్ అబేద్కర్ గురుకుల పాఠశాలను మండల అధ్యక్షులు నారాయణదాస్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా ఆయన విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా తిని రుచి చూశారు.పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవి ఆదేశాల మేరకు ఎంపిపి నారాయణదాస్ పట్టణంలోని గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా కుమారి పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని వీరికి ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ నెలల్లో నీటి సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీదేవి ఆదేశాల మేరకు ఎంపిపి నారాయణదాస్ పాఠశాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో నెల రోజుల్లోపు గురుకుల పాఠశాలలోని నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.జగనన్న గోరుముద్దను మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థులతోపాటు ఎంపిపి రుచి చూశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో కవిత,మండల కన్వీనర్ కారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సూర్యనారాయణ ఆశయాల కోసం పోరాడుదాం - సీఐటీయు

**బేతంచెర్ల,జనవరి5,ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన కామ్రేడ్ సూర్యనారాయణ ఆశయాల కోసం పోరాడుదామని సీఐటీయు నాయకులు యల్లయ్య,వై.బి.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.శుక్రవారం సూర్యనారాయణ 36వ వర్ధంతి సందర్భంగా సీఐటీయు కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం సిమెంట్‌నగర్‌లోని ఆయన సమాధి వద్దకు వెళ్లి పూలమాలలువేసి నివాళులర్పించారు.మండలంలో కార్మికుల హక్కుల కోసం పెత్తందార్ల పై ఎన్నో ఉద్యమాలను చేసి ప్రాణాలను పణంగా పెట్టిన సూర్యనారాయణ స్ఫూర్తితో ప్రతిఒక్కరం కార్మికుల హక ్కల సాధన కోసం పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఆయా కార్యక్రమాల్లో సీఐటీయు నాయకులు రామాంజనేయులు,రహంతుల్లా,అంగన్‌వాడీ వర్కర్ ్స గుల్జార్‌బీ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల్లో జొన్న కొనుగోలు ప్రారంభం

**గడివేముల, జనవరి05, ప్రభాతవార్త;** మండలవ్యాప్తంగా రబీ 2023-24 సీజన్‌లో జొన్న పంట 6 వేల ఎకరాల్లో సాగు చేసినట్లు శుక్రవారం మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి తెలిపారు. సివిల్ సప్లాయిస్ ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రాల్లో కనీసం మద్దతు ధర ఒక క్వింటానికి రూ.3180 కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతు సోదరులు పంటల నమోదు చేసుకుని వేలిముద్ర వేసుకోవాల్సి ఉంటుందన్నారు. సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో ఈ ప్రక్రియ ఇప్పుడు జరుగుతూ ఉంది కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సంచులు, హమాలీ, రవాణణ ఖర్చులు కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. నాణ్యతకు లోబడి సరుకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.

## అలారుదిన్నెలో డ్రైడే ఫ్రైడే

**దేవనకొండ,జనవరి 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలారుదిన్నె గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష క్యాంపు మరియు డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ కళ్యాణ్ తెలిపారు. గ్రామంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని వ్యాధులను పరీక్షించి మందులు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. అలాగే గ్రామంలో సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి,సూపర్‌వైజర్స్ రంగస్వామి,శ్రీధర్,హనుమంతమ్మ,ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎం,సబ్‌యూనిట్ అధికారి సాయిబాబాలు తెలిపారు.

## రాజ్‌కుమార్ ఫౌండేషన్ ద్వారా చేతివృత్తులపై శిక్షణ

**కర్నూలు రూరల్,జనవరి 5,ప్రభాతవార్త :** రాజ్‌కుమార్ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఆయా రకాల చేతి వృత్తులపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకురాలు రత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ నేటిసమాజంలో ఆయా రకాల సమస్యల వలన ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి స్వయం ఉపాధి అవకాశాలు అందిస్తున్నామన్నారు. మహిళలకు బ్యూటీషన్,కంప్యూటర్, మగ్గంవర్క్,కుట్టు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఎవరైనా ఆసక్తి ఉన్న మహిళలు,యువత దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మరిన్ని వివరాలకు 7569325654ను సంప్రదించాలన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

**కర్నూలు విద్య, జనవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 1946లో ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా విద్య, ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తుందనా ్నరు. 75 సంవత ్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రస్థాయి 75 వసంతాల వజ్రోత ్సవ వేడుకలు కర్నూలు మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు జనవరి 12,13 తేదిల్లో భారీ ఎత్తున జరుగునని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికె జనార్ధన్‌లు తెలిపారు. వజ్రోత ్సవ వేడుకల్లో ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా ఒకటి రాష్ట్రవ్యాప్తంగా లక్షముక్కలు నాటే కార్యక్రమం 4, 5, 6 తేదిల్లో జరుగుతుందన్నారు. 7వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు జిల్లాస్థాయిలో మహిళా ఉపాధ్యాయులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 9న ఎస్టీయు భవన్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని ఎంపీ డా. సంజీవ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు.

## ఎదురుపాడు గ్రామంలో నూతన బోరు ఏర్పాటు - వార్తకు స్పందన



**కొత్తవల్లి, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో నీటి కష్టాలు అనే శీర్షిక ఈ నెల 2వ తేదీ వార్తా దినపత్రికలో వెలువడింది. దీంతో స్పందించిన గ్రామ సర్పంచ్ రహంతుల్లా ఎస్సీ కాలనీలో నూతన బోరును వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు పంచాయితీలో నిధులు లేక పోయిన ప్రజలు ఇబ్బందులు పడకూడనే రూ.2 లక్షల ఖర్చుతో నూతన బోరు వేయించామని, గ్రామంలోని పాత బోర్లను మరమ్మ త్తులు చేయిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ప్రజల సమస్యను వార్త పత్రిక పాలకుల, అధికారుల దృష్టికి తేవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**నంద్యాల టెక్కె, జనవరి 05, ప్రభాతవార్త:** పేదలు ఆర్థిక ఇబ్బందులతో వైద్యచికిత్సలకు ఇబ్బందులు పడకుండా వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎంపిపి శెట్టి ప్రభాకర్ పేర్కొన్నారు. నంద్యాల ఎంపీడీఓ సుగుణ శ్రీ ఆధ్వర్యంలో నంద్యాల మండల పరిధిలోని పాండురంగాపురం, చాపిరేవుల గ్రామాల ప్రజలకు పాండురంగాపురం గ్రామ సచివాలయ ప్రాంగణంలో శు క్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు అందిస్తున్నారని రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అందాలన్న ఆకాంక్షతో సీఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్నారని తెలిపారు. ఎంపీడీఓతో కలిసి వైద్యపరీక్షలు అందుతున్న తీరు, ప్రజలకు అందిస్తున్న మందుల వివరాల గురించి వైద్యులను, సిబ్బందిని ఎంపీపీ అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్సార్ పెన్షన్ కానుక కింద లబ్ధిదారులకు పెన్షన్లను ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఎంపీడీఓ సుగుణ శ్రీ, సర్పంచులతో కలిసి పంపిణీ చేశారు.

## ఎం.పి.టి.సి.కుమారుడుని పరామర్శించిన బైరెడ్డి సిద్దార్థరెడ్డి



**నందికొట్కూరు, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల యం.పి.టి.సి.సురేష్ కుమారుడు చందమాల గంగాధర్ కిందపడి కాలు ఫ్యాక్చర్ కావడంతో కర్నూలులోని అమ్మ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డికి ఈ విషయం తెలియడంతో ఆయన హాస్పటల్ వద్దకు బాలుడుని పరామర్శించి యం.పి.టి.సి.కి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయండి



**ఆలూరు, జనవరి 5, ప్రభాతవార్త :** ఎస్టియు వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎస్టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అరికెర గ్రామం వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు ప్రదీప్, నరసింహలతో కలిసి కర్నూలు జరుగు వజ్రోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా అక్కడున్నటువంటి సమస్యలపై నాయకులకు వినతిపత్రం అందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బంటనహాల్ నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 12,13వ తేదీల్లో కర్నూలులో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 75వ వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా రాష్ట్రమంతా కన్నులపండుగలా వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. విద్యారంగ సేవలో ఆత్మాభిమానమే నినాదంగా నిజం నిరంకుశ పాలన ఎదురించి మక్దుమ్ మోయిద్దీన్ ఆధ్వర్యంలో జూన్ 9 1946న ఎస్టియు ఆవిర్భవించినది మొదలు చిన్నారుల బంగారు భవితకు పాటుపడుతూ ఉపాధ్యాయుల ప్రయోజనాలను, ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తూ సమస్యల సాధనలో తొలి పిఆర్‌సి సాధన నుండి అకుంఠిత దీక్షతో అప్రెంటీస్ వెట్టి చాకిరి నుండి విముక్తి పొందగలిగామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎస్టియు క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎన్ మనోరాజ్, ఎస్టియు జిల్లా ప్రెసిడెంట్ ప్రదీప్‌కుమార్, నరసింహులు, నబీరసూల్, రాజశేఖర్, అక్షయ, శ్రీనివాసులు, లక్ష్మన్న, బసవరాజు, భీమన్న, అనిత, రమణ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష..ఇంటింటికి రక్ష..!

**హొళగుంద, జనవరి 5, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష..ఇంటింటికి రక్ష..అని సర్పంచ్ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి షఫీలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దగోనెహాల్ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండ చేయి పట్టుకుని నడిపించేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రజా ఆరోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రోగులకు ఖరీదైన మందులు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు, ఏఎన్ఎంలు, సిహెచ్‌ఓలు ముందుగా గ్రామంలోని ప్రజలకు తెలియజేసి గ్రామస్తులకు మెరుగైన చికిత్స అందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అనారోగ్యంతో భాదపడేవారిని గుర్తించి మెరుగైన వైద్యంను అందించేందుకు ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికి ఇళ్లవద్దనే బిపి, షుగర్, హెచ్‌బి తదితర 7రకాల పరీక్షలు నిర్వహించే ప్రక్రియ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జహళ్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధ, జనరల్ మెడిసన్ శివకేశవరెడ్డి, జనరల్ సర్జన్ గిరీష్‌రెడ్డి, ల్యాబ్ విజయ్, ఫార్మాసిస్టు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పనులను పరిశీలించిన భీంరెడ్డి



**మంత్రాలయం, జనవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంవద్ద జరుగుతున్న ఎత్తిపోతల పను లను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి శుక్రవారం పరిశీలించారు. సుమా రు రూ.10 కోట్లతో 1250 ఎకరములకు సాగునీరు అందించేందుకు ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నారు. త్వరితగతిన ఈ నిర్మాణ పనులను పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని భీంరెడ్డి తెలియజేశారు. ప్రస్తుత ం పైపులైన్ పనులు పూర్తి అయినట్లు చెప్పారు. ఈ ఎత్తిపోతల పనులు పూర్తి అయితే రైతులకు రెండుమార్లు పంటలకు పుష్కలంగా సాగునీరు అందిస్తామన్నారు. కాబట్టి రైతులందరూ అధైర్యపడాలి ్సన అవసరం లేదన్నారు. త్వరలోనే మీ కలలు సాకారం అవుతాయన్నారు. వీరివెంట ఐడిసి ఏఈసుమన్, నారాయణరెడ్డి, సైట్ ఇంజనీర్ విజయ్ తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి స్కూటర్ బోల్తా : వ్యక్తికి తీవ్ర గాయాలు

**మంత్రాలయం, జనవరి 5, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సమీపంలో స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపిన వివరాల మేరకు పెద్ద కడబూరు మండలం హెచ్.మురవణి గ్రామానికి చెందిన బోయ గోపాల్ అనేవ్యక్తి మాధవరం గ్రామంనుండి తమసొంత గ్రామానికి స్కూటర్‌పై వెళుతుండగా ఆదోని రోడ్డులోఉన్న మారెమ్మగుడి సమీపంలో స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గోపాల్ తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు గమనించి మాధవరం పోలీసులకుసమాచారం అందించారు. పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయపడ్డ వ్యక్తిని ప్రత్యేక అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొనిదర్యాప్తుచేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

## రెవెన్యూ కార్యాలయం వద్ద రైతు ధర్నా



**నందికొట్కూరు, జనవరి 5, ప్రభాతవార్త:** స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద బద్దుల మురళీధర్ అనే రైతు తనకు ఉన్న 1.95 సెంట్ల భూమిని ఆన్‌లైన్ చేయమని నాలుగు ఏళ్ళుగా తాసిల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న పట్టించుకోవడంలేదని నిరసనగా కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నాకు కూర్చోన్నాడు. పగిడ్యాల మండలం ఆంజినేయనగర్ గ్రామానికి చెందిన బద్దుల మురళీధర్‌కు నందికొట్కూరులోని సర్వేనెంబర్‌లో 275,3బిలో 28సెంట్లు, 279 -3బిలో 86సెంట్లు, 280-3బిలో 81సెంట్ మొత్తం 1.95 సెంట్లు భూమి ఉందని దానిని ఆన్‌లైన్ చేయమంటే నాలుగు ఏళ్ళుగా తిప్పుతున్నారని, సర్వేర్ మూడు సార్లు కొలిచి సర్టిఫికెట్ ఇచ్చారని అయిన సంభంధిత అధికారులు ఏమాత్రం స్పందించడంలేదని, ఒకోక్కసారి ఆర్.డి.ఓను కలవండి అని మరోసారి కలెక్టర్‌ను కలువమని నిర్లక్ష్యంగా చెబుతున్నారని , అయిన పై అధికారులను సైతం కలువడం జరిగిందని అయిన నాకు న్యాయం జరగడంలేదని దాదాపు రూ. 25వేల వరకు ఖర్చు అయిందని, ఉన్న భూమిలో కొంత బాగం హైవేలో పోతున్నదని, ఇప్పటికైన రెవెన్యూ అధికారులు స్పందించి నా సమస్య పరిష్కారించాలని లేని పక్షంలో నాకు ఆత్మహత్యే శరణ్యమని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మధ్యాహ్నభోజన పథకం తనిఖీ చేసిన మండల అధికారులు



**పగిడ్యాల, జనవరి 5, ప్రభాతవార :** మండల పరిధిలోని పడమర ప్రాతకోట జెడ్పీపాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నభోజన పథకంను తహశీల్దార్ భారతి, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తనిఖీ చేశారు. వంటగది పరిసరాలను పరిశీలించారు. మధ్యాహ్నభోజన నిర్వాహకులు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారాలేదా అనీ విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. భోజనం రుచిచూసిన అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సువర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి మహిళల పట్ల గౌరవం లేదు



**కొలిమిగుండ్ల, జనవరి5, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సిపీ ప్రభుత్వానికి మహిళల పట్ల ఏమాత్రం గౌరవంలేదని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, టీడీపీ మహిళ నాయకురాలు బీసీ ఇందిరమ్మ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్‌వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె, నిరసన దీక్షలకు బీసీ ఇందిరమ్మ మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ బీసీ జనార్ధన్‌రెడ్డి కుటుంబం అంగన్‌వాడీలతోపాటు మహిళలకు అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా అధికారం చేపట్టిన తరువాత తెలంగాణ కన్నా రూ.1000లు అదనంగా జీతం ఇస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. తమ కనీస హక్కుల కోసం 25రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ దీక్షలు చేపడుతుంటే వారి పట్ల మహిళలన్న గౌరవం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీసీ ఇందిరమ్మ ఆరోపించారు. మరోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ పెద్దలు అంగన్‌వాడీ వర్కర్స్ పట్ల చులకన భావనతో మాట్లాడుతున్నారని ఇది ఎంతమాత్రం తగదని పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు కనీస రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ వర్కర్స్‌తోపాటు మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ దీక్షలను మాజీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీల దీక్షల కోసం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని బీసీ ఇందిరమ్మ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, సీఐటీయు నాయకులు దావీదు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, సభ్యులు పాల్గొన్నారు.

## పొర్లు దండాలతో నిరసన తెలిపిన మున్సిపల్ కార్మికులు



**నందికొట్కూరు, జనవరి 5, ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కారించాలని గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడంలేదని మున్సిపల్ కార్మికులు శుక్రవారం రోడ్డుపై పొర్లుదండాలు పెడుతు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు, కార్మికుల యూనియన్ నాయకులు మాట్లాడుతు గతంలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు కనీస వేతనం రూ.26 వేలు, ఔట్‌సోర్సింగ్ వారిని రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారని అధికారం చేపట్టి అయిదు ఏళ్ళు పూర్తి అవుతున్న పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కారించేంత వరకు సమ్మె ఆగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కర్, నాగేశ్వర్‌రావు, ప్రభాకర్, అబ్దుల్‌బాష, విజయ్‌కుమార్, స్వామన్న, రమణ, చంద్రకళ, నాగమ్మ, జయమ్మ, నరేష్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దళితుడు కాదు..అందరివాడు



**సుంకేశ్వరి(మంత్రాలయం), జనవరి 5, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగాన్ని రచించిన బిఆర్ అంబేద్కర్ దళితుడు కాదని దేశంయొక్క దశ, దిశను మార్చేవిధంగా రాజ్యాంగాన్ని రచించిన అందరివాడని టిటిడి పాలక మండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకు మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని దేశంలోని అన్ని మతాలు, కులాలు, వర్గాలకు చెందిన వ్యక్తిగా అభివర్ణించారు. అంబేద్కర్ సాధించిన పేరు ప్రఖ్యాతులను వినియోగించుకొని అందరూ బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాక్షించారు. అంతకుముందు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీతారామిరెడ్డికి బాణసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి, ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఏపిసిసి ప్రెసిడెంట్ ఆల్‌ఫ్రెడ్‌రాజు, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు అమ్రేష్, మహిళా నాయకురాలు బతుకమ్మ, సర్పంచ్ ముక్కరన్న, మాజీ ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ స్వామినాథం, ఎంపిడిఓ మణిమంజరి, కురువ శ్రీనివాసులు, ఎస్ఐ కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు గారు మా ప్రాణాలను కాపాడరూ ప్లీజ్



**నంద్యాల, జనవరి 5, ప్రభాతవార్తప్రతినిధి :** విద్యామరంగము నూతన మార్పులు తెచ్చి పేదవాడికి కూడా కార్పరేట్ పాఠశాల్లో మాదిరాగా ప్రభుత్వం పాఠశాల్లో వసతులు నాడు నేడు కింద కోట్లు ఖర్చు చేస్తున్నామని గొప్పలు చెప్పే నాయకులకు, అదికారుకలు పాణ్యం ప్రభుత్వం పాఠశాల, కాలేజిలో విద్యార్థులు విషపు పొగతో ప్రాణాలు గాలిలో కలుస్తున్న తీరు కనిపించక పోవడము కడు బాదాకరము, కలెక్టరు గారు మీరైన క్షా మాబాదలను అర్థము చేసుకోవాలని విద్యార్థులు అంటునా న్రు. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లా నియోజక కేంద్రమైన పాణ్యము ప్రభుత్వం పాఠశాల, కాలేజి అక్కడే కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఉన్నత పాఠశాల పక్కనే గత ఏడాదినుండి చుట్టుపక్కల ఉన్న చెత్తతో పాటు గ్రామంలో మురికి ,ఇతర వస్తులను పాఠశాల వద్దనే వదలి అక్కడే దాన్కిఇ నిపు పెట్టుతున్నారని చెప్పారు. ఈ విషయాగలను పలుమార్లు స్థానిక యంపిడిఓ, తహశీలుదారు మండల ప్రత్యేక అదికారికి కూడా తెలుపడము జరిగిందని చెప్పారు. వాని వారికి ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చిన కనీసము చీమకుట్టినట్లు కూడా లేదనా న్రు. ఒక్కడ ఉన్న స్కూలు, కాలేజిలో దాదాపు 700మంది విద్యార్థినీ, విద్యార్థులము విద్యను అభ్యసిస్తున్నాము. చుట్టు ఉన్న చెత్తా ,చెదారమును ఇక్కడకు తెచ్చి కుప్ప పోసి ఇక్కడే నిప్పు అంటించడము దానికి దరువాసనకు మాకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని చెప్పారు. ఈ దురువాసనకు గత 5 రోజులు క్రిందట 10మంది విద్యార్థులకు విషజ్వరాలు సోకడముతో ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ముఖ్యంగా పాణ్యంలో డంప్‌యాడు లేక చెత్త ప్లాస్టిక్, వేస్టు పదార్థాలను ఇక్కడకు చేరువేస్తున్నారని చెప్పారు. ఈదురువాసనకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిండ్ లాంటి విషపు జ్వరాలుసోకుతున్నాయని వాపోయారు. జిల్లా సర్వోన్నతఅదికారి అయిన మీరైన దీనిపై కలుగు చేసుకుని మాప్రాణాలకు కాపాడాలని విద్యార్థులు కలెక్టరు కోరారు.

## అంగన్‌వాడీల సమస్య పట్టని ప్రభుత్వం



**సంజామల, జనవరి 5, ప్రభాతవార్త :** అంగన్‌వాడీలు 23 రోజులు దర్నాలు చేస్తున్న మా సమస్యను ఏ మాత్రము ప్రభుత్వం పట్టించుకోలేదని సంఘం నాయకురాలు అన్నారు. మా కనీస కోర్కెలను తీర్చాలని 23 రోజులుగా నిద్రాహారాలు మాని దన్నాలు చేస్తున్న ప్రభుత్వంనకు చీమకుట్టినట్లుగా లేదని అన్నారు. రాబోవు ఎన్నికల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.

## పేదల ఆరోగ్యానికి జగనన్న సురక్ష



**చాగలమర్రి, జనవరి5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా వచ్చిందని సర్పంచ్ మాలిబాషా, ఎంపిపి వీరభద్రుడు, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామగురివిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తహసీల్దార్ సుభద్రమ్మ, ఎంపిడివో మహబూబ్ దౌలాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలు విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని గ్రామ ప్రజలకు వైద్యులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్యశిబిరంలో వైద్యులు సౌజన్య, రాధిక, ప్రత్యూష, ఇమ్రాన్, రుక్సా నాలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలం రవిశంకర్‌రెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, వైసీపీ నాయకులు మల్లేశ్వరరెడ్డి, చిన్న లక్ష్మిరెడ్డి, వెంకటరెడ్డి, కేశవరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, రామలింగారెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు భాగ్యలక్ష్మిబాయి, మహబూబ్ హుస్సేన్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు వెంకటమ్మ, నాయక్, వైద్యఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆడుదాం-ఆంధ్రాలో కబడ్డీ పోటీలు



**తుగ్గలి, జనవరి 5, ప్రభాతవార్త :** యువత పెడదారి పడకుండా వారిని క్రీడల వైపు మళ్ళించడానికి ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైసిపి నాయకుడు తుగ్గలి మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలో హైస్కూల్ ఆవరణం నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ సావిత్రి, పంచాయతీ సెక్రటరీ రాజునాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు చందునాయక్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుగ్గలి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా యువత క్రీడల ద్వారా గ్రామస్థాయి నుంచి ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం వారి ప్రతిభను గుర్తించి జిల్లా జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా వారిని తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ యువ క్రీడాకారులు క్రీడల్లో తమ నైపుణ్యంతో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చాగలమర్రి, జనవరి5, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని నవ్యశ్రీకి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కోటయ్య మాట్లాడుతూ నవ్యశ్రీ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగిందన్నారు. ఈనెల 10వ తేదిన రాజస్థాన్ రాష్ట్రంలోని బికనీర్ నందు జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు శివశంకర్, ఐ.డి.కె.శాస్త్రి, మహబూబ్ బాషా, వై.శ్రీనివాసులు, నారాయణరెడ్డి, సురేశప్ప, అంబటి రాజశేఖర్‌రెడ్డి, మోహన్‌రాజు, పీడీ దాదాపీర్, పీఈటీ భారతిలు పాల్గొన్నారు.

## డి.సి.హెచ్.ఎస్. ఆకస్మిక తనిఖీ



**వెలుగోడు, జనవరి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కో-ఆర్డినేటర్ హాస్పటల్ డా.జెఫ్రరుల్లా శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపిలను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కోసం ఎంతో ఆధునాతనమైన పరికరాలను అంధిస్తున్నదని, దాని ద్వారా రోగులకు మంచి సేవలు అంధించాలన్నారు. మండల హెడ్ క్వార్టర్‌లో అన్ని రకాల పరీక్షలకు సంభంధించిన ఎక్విప్మెంట్‌లో ఉన్నాయని, వైద్యశాలకు అధిక సంఖ్యలో ఓపిలు వస్తున్నాయని, డాక్టర్లు అందుబాటులో ఉండాలని, అంతేకాక వచ్చే రోగికి ఓపికతో సమస్యను తెలుసుకొని వారికి కావలసిన వైద్య సేవలు అంధించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వేణుగోపాల్, శమీ, ఉన్నిసా అక్తఆన్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపుతో అవ్వ,తాతల కళ్లల్లో ఆనందం

:- ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి



**ఆస్పరి, జనవరి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచడంతో అవ్వ, తాతల కళ్లల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాణెమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణస్వామి హాజరై రూ.3వేల పించన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో రూ.3వేల పించన్‌ను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూసి వారికి భరోసా ఇచ్చుకుంటూ వచ్చారన్నారు. ఈ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చారన్నారు. 2019ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సిఎం జగన్ విడతల వారిగా రూ.3వేలు పెంచారన్నారు. ఈ పింఛన్ పెంపుతో లబ్దిదారుల కళ్లల్లో ఆనందోత్సవం కనిపిస్తుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే అది జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమన్నారు. రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. వాలంటరీల ద్వారా ప్రతి నెల 1వ తేదీ సూర్యోదయం కాకముందే వృద్ధులు, వితంతువులకు పింఛన్ అందించి ఆపద్బాంధవుడిగా నిలిచారన్నారు. 2024ఎన్నికల్లో ఒక్క ఓటు వేసి మళ్లీ జగన్‌ను సిఎం చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోవర్ధన్, ఎంపిపి ఉమాదేవి భర్త రామాంజనేయులు, కెడిసిసి బ్యాంకు జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, సర్పంచ్ మూలింటి రాధమ్మ, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, సొసైటీ సిఈఓ అశోక్, వైసిపి మండల కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి, నాయకులు తిమ్మప్ప, తెవుల ప్రకాష్ యాదవ్, ఎంపిటిసి శ్రీరాములు, సర్పంచ్ హరికృష్ణ, నాయుడు, రాజన్నగౌడ్, మునిస్వామి, సచివాలయ కన్వీనర్ రాజన్న, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## తేదేపాతోనే మహిళల సాధికారత సాధ్యం - బీసీ ఇందిరారెడ్డి

- కొండపేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, జనవరి5, ప్రభాతవార్త:** తేదేపాతోనే రాష్ట్రంలోని మహిళల రక్షణతోపాటు వారి సాధికారత సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రొయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. శు క్రవారం పట్టణంలోని కొండపేటలో గల చింతమానుమఠం ఏరియాలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బీసీ ఇందిరారెడ్డి నిర్వహించారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే స్థానిక తేదేపా, జనసేన కార్యకర్తలు, మహిళలు పూలమాలలతో బాణసంచా పేల్చి ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగానే ఆమె ఇంటింటికి తిరుగుతూ తేదేపా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. తేదేపా అధికారంలోకి వస్తే ఈ ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.1.22లక్షల లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ ఈ వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక మహిళలకు రక్షణ కరువైందని అలాగే వారి పై పలు రకాల దాడులు జరుగుతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. తేదేపా అధికారంలోకి వస్తే మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారి పై ఎలాంటి దాడులు జరగకుండా తేదేపా రక్షణ కల్పిస్తుందని ఆమె తెలిపారు. అలాగే మహిళల సంక్షేమం కోసం తేదేపా పెద్దపీట వేయడం జరిగిందన్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలియజేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా తేదేపాకు ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అలాగే ఈ సైకో ప్రభుత్వానికి ఇంటికి సాగనంపాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్టిమేటం ప్రతులను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు



**గడివేముల, జనవరి05, ప్రభాతవార్త;** అంగన్‌వాడీలు తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తుంటే తమను విధుల్లోకి చేరాలని అల్టిమేటం జారీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరనికి నిదర్శమని అంగన్‌వాడీ నాయకురాళ్ల రాములమ్మ, వసంతలక్ష్మి విమర్శించారు. శుక్రవారం నాడు వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీలోపు విధుల్లోకి చేరాలని ప్రభుత్వం జారీ చేసిన అల్టిమేటం ప్రతులను గడివేముల తహసీల్దార్ కార్యాలయం ముందు దగ్ధం చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చేంతవరకు ప్రభుత్వ బెదిరింపు ధోరణులకు లొంగోమని తెగేసి చెప్పారు. అంగన్‌వాడీలు, హెల్పర్‌లు, ఆయాలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బేతంచెర్ల, జనవరి5, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, ఇతర నాయకులు శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు పంపిణీ చేయడం జరిగింది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో పలువురు బాధితులకు రూ.3.60లక్షలు మంజూరుకాగా బేతంచెర్లకు చెందిన పాపసాని రామిరెడ్డికి రూ.1.20లక్షలు, ఎస్.వెంకట్రామిరెడ్డికి రూ.1.20లక్షలు, గోరుమానుకొండతండాకు చెందిన మల్లయ్య నాయక్‌కు రూ.70వేలు, ముసలాయిచెరువుకు చెందిన మిదుతూరి రాంభూపాల్‌రెడ్డికి రూ.50వేలు చెక్కులను అందజేయడం జరిగింది. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకే ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని నాగభూషణంరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు సభ్యులు ముర్తుజావలి, వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

